# నిద్రావస్థలో నిఘా విభాగం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 23, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలలో ఎన్నికల నిబంధనలు సక్రమంగా అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన నిఘా విభాగాలు కొన్ని నిద్రావస్థలో కునుకుతీస్తున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మద్యం, డబ్బుల పంపిణిని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని సంబందిత అధికారులు పేర్కొంటున్నా హత్నూర మండలంలో నిఘా విభాగాలు నిద్రావస్థలో మూలుగుతున్నాయని ప్రచారం సాగుతోంది. మద్యం పంపిణి యదేశ్చగా కొనసాగుతున్నట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మండలంలోని మల్కాపూర్, మంగాపూర్ గ్రామాల సమీపంలో రెండు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినా మద్యం రావాణా మాత్రం యదేశ్చగా సాగుతోందని తెలుస్తోంది. నిబంధనలకు విరుద్దంగా గ్రామాలకు మద్యం సరఫరా సాగుతోంది. అక్రమ మద్యం రవాణా, తరలింపు కొనసాగుతున్న విషయాన్ని ప్రభాతవార్త హత్నూర ఎస్ఐ సుభాష్ దృష్టికి తీసుకుపోగా చెక్ పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నామని, అయితే రోడ్డుపై వచ్చే ప్రతి వహనాన్ని తనిఖీ చేయలేం కదా అని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం గమనార్హం.




# పటాన్‌చెరుకు 25న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**అమీన్‌పూర్, నవంబర్23 ప్రభాతవార్త:** పటాన్‌చెరుకు ఈ నెల 25న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నట్లు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ తెలిపారు. అమీన్‌పూర్‌లోని నర్రెగూడెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అమిత్‌షాతో పటాన్‌చెరు మార్కెట్ యార్డులో భారీ బహిరంగ సభ నిర్వహించి పటాన్‌చెరు నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించనున్నట్లు చెప్పారు. 26న జిన్నారంలో మందకృష్ణ మాదిగతో సభ నిర్వహించనున్నట్లు తెలి పారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణం నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, గోదావరి నాయకులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్


జెఎస్ఆర్ అనుచరుడు రంజిత్‌కు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న మంత్రి హరీష్‌రావు

## బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన యువత

**హుస్నాబాద్, నవంబరు23, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణానికి చెందిన 30 మంది బిజెపి నాయకులు హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాభి తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా పారీట్టలోకి వచ్చిన వారికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో పట్టణానికి చెందిన భాషవేణి వెంకటేష్, ఎర్రవెల్లి విజయ్, ఆకుల బాలయ్య, పినుకాశి మల్లయ్య, రాగుల శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు..

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న జెఎస్ఆర్ అనుచరులు


పార్టీ కండువా కప్పి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డికి ఆ పార్టీ శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు సీటు కేటాయించకపోవడంతో మనస్థాపానికి గురైన జెఎస్ఆర్ అను చరులు బుర్ర రంజిత్‌గౌడ్, కడారి ప్రభాస్, గంగుల కుమార్‌తో పాటు మరికొంత మంది రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు నిర్వహించిన రోడ్‌షోతో పాటు బుధవారం రోజున మంత్రి కెటిఆర్ భీమదేవరపల్లిలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సమక్షంలో పార్టీ తీర్థం పుచుకున్నట్లు తెలిపారు.

# అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దు

**జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా**


మర్కుక్‌లో పోలింగ్‌కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్

**మర్కుక్/ములుగు, నవంబర్ 23 (ప్రభాతవార్త):** ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా లేదా మరే ఇతర సామాజిక మాద్యమాలలో ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పోలీసు సిబ్బంది, అధికారులు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా సూచించారు. గురువారం మర్కుక్, ములుగు పోలీస్‌స్టేషన్లను సందర్శించడంతో పాటు పోలింగ్ కేంద్రాలను గజ్వేల్ నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారి ఏసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సిఐ జానకిరామ్‌రెడ్డి, మర్కుక్ ఎస్ఐ శంకర్, ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుండి ఈరోజు వరకు ఆయా పోలీస్‌స్టేషన్లలో బండోవర్ కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్‌మార్చ్ తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని, మీకు నచ్చిన, మెచ్చిన పార్టీకి, వ్యక్తికి ఓటు తప్పకుండా వేయాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, తనిఖీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక నియోజకవర్గాలలో ఎక్కడైనా ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైనా ప్రజల దృష్టికి వస్తే తన నెం.8712667309కు సమాచారం అందించాలని టెన్సింగ్ బూటియా సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులకు మూల్యం 6నెలల జైలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 23, ప్రభాతవార్త:** వరకట్నం కోసం వేదించిన భర్తకు 6 నెలల జైలు శిక్ష పడినట్లు సిఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సిఐ కథనం ప్రకారం...సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన చింతకుంట ఆర్తి (30) జోగిపేటకు చెందిన చింతకుంట (40)తో 2011 మార్చి 6న వివాహం జరిగిందని, వివాహ సమయంలో 30 తులాల బంగారం, 5లక్షల నగదు, 1లక్ష ఆడపడుచు లాంచనం వచ్చి వైభవంగా వివాహం జరిగిందన్నారు. కొన్ని రోజుల పాటు కాపురం సవ్యంగా సాగింది. కొన్నాళ్లకు అదనంగా మరో 5లక్షల రూపాయలు తేవాలని భర్త గణేశ్, అత్త లక్ష్మి, మామ భిక్షపతి, ఆడపడుచు పద్మ, ఆడపడుచు భర్త రామక్రిష్ణ, చిన్న ఆడుపడు భర్త బోఇని శ్రీనివాస్‌ల వేదిస్తున్నారని చింతకుంట ఆర్తి ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ పి లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసి పరిశోధన చేశారన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జుడీషియల్ ఫస్ట్ క్లాస్ అదనపు న్యాయమూర్తి శ్రీమతి ఎస్ శాలిని నింధితుడు గణేశ్‌కు 6నెలల జైలు శిక్ష, 5వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లిడించినట్లు సిఐ శ్రీధర్‌రెడ్డి వివరించారు.

# ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు

**మినీ ఇండియా ఐటి హబ్‌గా పటాన్‌చెరు**
**ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని నియంత్రించాం**
**ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**
**బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**



ప్రజాఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

**పటాన్‌చెరు, నవంబర్ 23, ప్రభాతవార్త:** పటాచెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు వస్తదని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో టోటల్ ఔటర్ రింగ్‌రోడ్డు వరకు కూడ మెట్రో రైలు వచ్చేస్తే పటాన్‌చెరు దశనే మారిపోతని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, పటాన్‌చెరు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఢిల్లిలో మాకు బాసులు ఎవరు ఉండరని, మాకు ప్రజలే బాసులని అన్నారు. పటాన్‌చెరులో పరిశ్రమల కాలుష్యం వల్ల ఎటువంటి నీళ్ల తాపారు కాంగ్రెస్ రాజ్యంలో, ఎలాంటి జబ్బులు వచ్చేవి, ఎలాంటి చర్మ వ్యాధులు వచ్చేవి, ఈ రోజు మనం సోంత రాష్ట్రం కాబట్టి మనకు కడుపు నొప్పి ఉంటది కాబట్టి మిషన్ భగీరథ ద్వారా ప్రతి రోజు పరిశుభ్రమైన నీళ్ల అందిస్తున్నాం అన్నారు. ఇప్పుడు ఆ జబ్బుల బాధ తప్పిందన్నారు. రోగాల బాధ తప్పిందని, కార్మికుల అవసరాల కోసం 350 పడకల ఆస్పత్రికి శంఖుస్థాపన చేశామన్నారు. నిర్మాణం అవుతోందని కేసీఆర్ తెలిపారు.

**కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం..**

పటాన్‌చెరులో కాలుష్యం తగ్గాలి, కాలుష్యం తగ్గెందుకు కాలుష్య రహిత పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజెస్ పార్కు వచ్చింది. హార్ట్ పెషేంట్స్‌కు అమర్చే స్టంట్లు కూడ ఇక్కడే తయారవుతున్నాయి. కంటి వెలుగు అద్దాలు గతంలో చైనా నుంచి తెప్పించామని అన్నారు. ఇప్పుడు ఈ నియోజకవర్గంలోనే తయారువున్నాయి. మీరు ఆల్‌మోస్ట్ హైదరబాద్‌లోని కలిసిపోయారు. పటాన్‌చెరు వేరే కాదు... ముగ్గురు కార్పోరెటర్లు కూడ ఉన్నారు. జీహెచ్‌ఎంసీ లోకి వచ్చేశారు. కాబట్టి మీ దగ్గర బ్రహ్మాండమైన కాలుష్యం లేని ఐటి పరిశ్రమలు పెద్ద ఎత్తున రాబోతున్నాయి అని కేసీఆర్ పేర్కొన్నారు.

**పటాన్‌చెరు మీని ఇండియా...**

ఔటర్ రింగ్ రోడ్డు పటాన్‌చెరు మిద నుంచే పోతుంది. ఔటర్‌రింగ్ రోడ్డు వరకు మెట్రో తిసుకోచ్చే ప్రయత్నం చేస్తున్నాం. మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు కచ్చితంగా వస్తది. దాంతో చాలా లాభంజరుగుతది. రాబోయే రోజుల్లో టోటల్ ఔటర్ రింగ్‌రోడ్డు వరకు మెట్రో వచ్చేస్తే పటాన్‌చెరు దశనే మారిపోతని మనవి చేస్తున్నా అని అన్నారు. ఇక్కడ అమీన్‌పూర్‌లో 15,20 కాలనీలు ఉండేవ ని, ఇవాళ 300 కాలనీలు వచ్చాయని తెలిపారు. ఎందు కంటే ఈ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మాదిరిగా మీని ఇండియా, అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటారు. ఇదోక మీని ఇండియా, ఉత్తర భారతీయులు ఉంటారు. అన్ని చోట్ల నుంచి ఉంటారు. అన్ని చోట్ల నుంచి ఉంటారు. పరిశ్రమల యజమానులు అందులో పనిచేసే కార్మికులు ఉంటారని కేసీఆర్ పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆశీర్వదించండి**

పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో శాసనభ్యునిగా హైట్రిక్‌గా గెలిపించాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. ప్రొద్దున లేచిన నుంచి ప్రజలో మధ్యలో ఉంటూ కష్టపడే మహిపాల్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను తీర్చమని, మిగతా కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకోచ్చారని అన్నారు. వాటిని కూడ నూతన ప్రభుత్వం ఏర్పడగానే వెంటనే జీవోలు మంజూరు చేసి పనులు చేపిస్తామని హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రసంగానికి ముందు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరిష్‌రావు, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, బీఆర్ఎస్ సీనియ ర్ నాయకులు గాలి అనిల్ కుమార్, స్థానిక ప్రజాప్ర తినిధులు, నాయకులు పాల్గొన్నారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్‌గౌడ్, న్యాయవాది జీవన్‌రావు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకోవాలి

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్‌గౌడ్, న్యాయవాది జీవన్‌రావు**

**మెదక్ అర్బన్, నవంబర్23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఈ నెల 9న విడుదల చేసిన లేఖలో ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వ్యవహారాలు కొనసాగిస్తున్న ఎమ్మెల్యే పద్మ రెడ్డి భర్త దేవేందర్‌రెడ్డి నేరుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ వ్యవహారాలు మొత్తంగా ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనే కొనసాగించడం విడ్డూరంగా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కొండన్ సురేందర్‌గౌడ్, న్యాయవాది జీవన్‌రావులు జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వ క్యాంపు కార్యాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్ప రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్లు దాయర లింగం, అవారి శేఖర్, అఫ్జల్ తదితరులు ఉన్నారు.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ విజయం ఖాయం

**మాజీ ఎంపీ హనుమంతరావు**


మాట్లాడుతున్న ఏఐసీసీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు

**పెద్దశంకరంపేట, నవంబర్23 ప్రభాతవార్త:** ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ విజయం ఖాయమని ఏఐసీసీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు. గురువారం పెద్దశంకరంపేటకు వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అనుకూల వాతావరణం వీస్తుందని, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మ బలిదానాలు చేసిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి దొరలకు మేలు చేసిందని విమర్శించారు. ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ వద్ద కృంగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా సంజీవరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, సీనియర్ నాయకులు రాజేందర్‌గౌడ్, ఆర్యన్ సంతోష్‌కుమార్, దాచ సంగమేశ్వర్, నాయకులు రంగారెడ్డి, రోమాల సాయిలు, రాంచందర్, గాండ్ల సంగమేశ్వర్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి రూ.55 కోట్లు ఖర్చు చేశాం

**గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీష్‌రావు**

**కంది, నవంబరు 23, ప్రభాతవార్త:** గీత కార్మికుల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 55 కోట్లు ఖర్చు చేసిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కందిలోని ఎస్ఎస్ గార్డెన్‌లో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిద్దిపేట తరహాలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సైతం గీత కార్మికుఉల కోసం మంచి కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రి ఒక్క గీత కార్మికుడికి ఒక టూనా, దళిత బంధు, బీసీ బందు, గీత కార్మికులకు రుణ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కల్లు దుకాణం ఏర్పాటుకు వ్యయ ప్రయాసాలకు గురయ్యే వారని, ఎక్సైజ్ అధికారులకు ముడుపులు ఇచ్చుకోవాల్సి వచ్చేదని గుర్తు చేవారు. ఆన్‌లైన్‌లో కల్లు దుకాణాల రెన్యూవల్ కొనసాగేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చొరవ తీసుకున్నారన్నారు. గౌడ కులస్థులకు మద్యం దుకాణాల్లో 15 శాతం రిజర్వేషన్‌లు కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్, రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు లక్ష్మణరావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా బిఆర్ఎసన కో-ఆర్డినేటర్ మాణిక్యం, సంగారెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్ ఛిద్రప్ప ప్రభు గౌడ్, సంగారెడ్డి ఆత్మ కమిటి చైర్మన్ వి కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు

# కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మైక్రో పరిశీలకులకు విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం మై క్రో పరిశీలకులకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో అన్ని సదుపాయాలు ఉన్నాయో లేదా చూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సూచించారు. శాసనసభ సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో హుస్నాబాద్, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, నియోజకవర్గాల జనరల్ పరిశీలకులు మనో హన్ ప్రసాద్, సోనం టెన్సింగ్ భూటియాలతో కలిసి జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు నియమించిన మైక్రో పరిశీలకుల రెండవ స్థాయి శిక్షణ తరగతులను జిల్లా మాస్టర్ ట్రైనింగ్ ప్రధాన అధికారి అయోధ్యరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం చుట్టూ వంద మీటర్ల దూరంలో ఎలాంటి రాజకీయ పార్టీల పోస్టర్స్, ఫ్లెక్సీలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ యూనిట్ వివి ప్యాట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ అనుసంధానం ఆపరేట్ చేసే విదానం పోలింగ్ డే రోజు మాక్ పోలింగ్ ప్రక్రియపై పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. మైక్రో పరిశీలకులు ఛార్జ్ తీసుకున్న తర్వాత 29న కేటాయించిన నియోజకవర్గాలలో పంపిణీ కేంద్రానికి వెళ్లాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి మూమెంట్‌ను సోటరేజ్ చేయడం జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్క మైక్రో పరిశీలకుడు గుర్తు పెట్టుకోవాలన్నారు. సమావేశంలో లిడ్ బ్యాంక్ మేనేజర్, సత్యజిత్, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

## ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ రోజు పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయాలి : సిపి



కొమురవెల్లి పోలీసు స్టేషన్‌లో మాట్లాడుతున్న సీపీ శ్వేత

**కొమురవెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సిద్దిపేట సీపీ శ్వేత పోలీసు అధికారులను అదేశించారు. గురువారం అమె మండల పరిధిలోని కొమురవెల్లి పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. ఈసందర్భగా చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ నాగరాజులకు ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది తమ స్టేషన్ పరిధిలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, నార్మల్ కేంద్రాలు, రూట్ మొబైల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. శాంతియుత, ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి అనుగుణంగా పని చేయాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో వచ్చే పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి సంఘటనను వీడియో, ఫోటోగ్రఫీ తీయాలన్నారు.

# మంత్రి హరీష్‌రావుకు మద్దతుగా ఆటో కార్మికుల భారీ ర్యాలీ


సిద్దిపేటలో హరీష్‌రావుకు మద్దతుగా తీర్మాణం అందజేస్తున్న మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సిద్దిపేటలో గురువారం మంత్రి తన్నీరు హరీష్‌రావుకు మద్దతుగా అటో క్రెడిట్ కో-అపరేటివ్ సొసైటీ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా నుంచి ప్రారంభమైన అటో కార్మికుల ర్యాలీ మెదక్ రోడ్డు మీదుగా ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు, బిఅర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు. మాకు అండగా ఉన్న హరీష్‌న్నకు రుణపడి ఉంటామన్నారు. మా జీవితాల్లో వెలుగులు నింపిన హరీష్‌న్న మెజార్టీలో భాగస్వామైమవుతామన్నారు. బిఅర్ఎస్ అఖండ విజయం సాధించాలని కోరుతూ సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. బిఅర్ఎస్ నాయకులు పాల సాయిరాం, అటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**ముస్లింల మద్దతు బిఅర్ఎస్‌కే..**

**రాష్ట్ర నాయకులు సుల్తాన్ అరీఫ్ ఎక్బాల్**

రాష్ట్రంలోని ముస్లింలందరూ బిఅర్ఎస్ పార్టీకే మద్దతు ఇస్తారని అ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుల్తాన్ అరీఫ్ ఎక్బాల్ అన్నారు. గురువారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. బిఅర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. బిఅర్ఎస్ పాలనలో ముస్లిం మైనార్టీలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ప్రగతి పథంలో నడిపించిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. ముస్లింల అడ బిడ్డల పెళ్ళిలక షాదిముబారక్ పేరిట అర్థిక సహాయం అందించడంతో పాటు ముస్లిం పిల్లలు ఉన్నత చదువుల చదవడానికి గురుకుల పాఠశాలల ఏర్పాట చేశారని తెలిపారు. సిద్దిపేట మంత్రి హరీష్‌రావుకు ఒక లక్ష 50 వేల మెజార్టీని అందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు ఇబ్బాతుల్లా, ఖురేషి, అలీమొద్దీన్, సజ్జు, అఫ్రోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి హరీష్‌రావుకు మద్దతు పలికిన మున్నూరు కాపు సంఘం**

మంత్రి హరీష్‌రావు, బిఅర్ఎస్‌కే తమ మద్దతు అంటూ మున్నూరు కాపు సంఘం సభ్యులు గురువారం జిల్లా కేంద్రంలోని కాపు సంక్షేమ భవన్‌లో సిద్దిపేట నియోజకవర్గ మున్నూరుకాపుల అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మంత్రి హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ తీర్మాణ పత్రాన్ని మాజా మున్సిపల్ చైర్మన్ రాజనర్సుకు అందించారు. మున్నూరు కాపులకు అత్యధికంగా ఎమ్మెల్యే సీట్లు రాజ్యసభ స్థానంలో అవకాశం కల్పించిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. సిద్దిపేట అభివృద్ధికి, సంక్షేమానికి మంత్రి హరీష్‌రావు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, సంఘం నాయకులు నాయకం మల్లయ్య, కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అల్లం ఎల్లం, పాలా సాయిరాం, అకుల హరీష్, కూర బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ఆవరణలో గట్టి నిఘా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**పరిగి నవంబరు23,ప్రభాతవార్త :**
ఈవీఎం,వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్ ఆవరణలోకి ఎవరూ రాకుండా గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం పరిగి పట్టణ కేంద్రంలో మినీ స్టేడియంలోని ఈవీఎం,వివి ప్యాట్స్ స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఈవీఎం,వివిప్యాట్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసిఐఎల్ ఇంజనీర్లకు కలెక్టర్ సూచించారు. గుర్తింపు కార్డులు లేకుండా ఎవరిని స్ట్రాంగ్ రూమ్‌లోకి అనుమతించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు.కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్స్ సందర్శనలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్,ఈవీఎం నోడల్ అధికారి పురుషోత్తంలు ఉన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలు



**తాండూరు టౌన్ నవంబరు23,ప్రభాతవార్త :**
ఓం నమో వెంకటేశాయ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకొని తాండూరులోని శ్రీ నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌లో భగవద్గీత కంఠస్థ పోటీలను డిసెంబర్ 8న నిర్వహిస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు.గురువారం నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్‌లో భగవద్గీత కంఠస్థ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు నేర్చుకున్న వాళ్లకి కూడా 18 సంవత్సరాలలోపు వారికి జూనియర్ గ్రూపు,18 సంవత్సరాలపైన వయస్సు వారికి సీనియర్ గ్రూప్ గాను పోటీలు నిర్వహిస్తామని ప్రతి విభాగంలో ప్రథమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.డిసెంబర్ 8న పోటీల అనంతరం బహుమతులు ప్రధాన చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచారం పరిషత్ ప్రోగ్రాం అసిస్టెంట్ గూడూరు హరినాథ్,నేతాజీ గురుదేవ్ గురుకుల్ హైస్కూల్ ప్రిన్సిపల్ శివ లీల ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన



**పరిగి నవంబరు23,ప్రభాతవార్త :**
ఓటు అంటే అది భావితరానికి మలుపుబాట అని తెలంగాణ సాంస్కృతిక జిల్లా కోఆర్డినేటర్ విజయ లక్ష్మి గళం విప్పి పాట రూపంలో ఓటర్లకు అవగాహన కల్పించారు.గురువారం పరిగి మున్సిపల్ కేంద్రంలోని 7వ.వార్డు బహర్‌పేట్ వీధిలో ఓటు దాని ప్రాముఖ్యత గురించి తమ ఆటపాటల ద్వారా సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి సంజీవ,భిక్షపతి,శ్రీనివాస్,వెంకట్రాములు,అర్చన,సైదుమ్మ,సంధ్యం, అనుబాయ్,పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి



ఎన్నికల ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :**
డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం, దేవుని గడ్డ, షాబాద్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందుకే బీజేపీని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చిరని ఒక్కసారి బీజేపీకి అవకాశం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీదర్‌రెడ్డి, స్వచ్ఛ భారత్‌సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు మాణెయ్య, విజయ్, నారాయణ, గోవర్ధన్, మహేష్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుంది

**బంట్వారం,నవంబరు 23, (ప్రభాతవార్త)**
రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుస్తుంది...ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మాజీ సర్పంచ్ మొగులయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారం నిర్వహింరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యాభై యెళ్ళుగా ఈ దేశంలో మౌళిక సదుపాయాలు కల్పించి, ఎంతగానో అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పుడు సైతం ప్రతి నిరుపేదలను అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ తోనె సాధ్యమని తెలియచేశారు. ఆరు గ్యారంటీలైన అభయ హస్తం, ఉచిత బస్ ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యునిట్ల ఉచిత విద్యుత్ లాంటివి అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, పంది వెంకటయ్య, సుదర్శన్, మున్నాబాయ్ తదితరులు పాన్గోన్నారు.



తొరుమామిడిలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారంలో నాయకులు

# యాదవులను అన్ని విధాల ఆదుకుంటాం

**- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి**



మనోహర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న సంఘం ప్రతినిధులు.

**తాండూరు, నవంబరు 23, ప్రభాతవార్త :**
అసెంబ్లీ ఎన్నికల్లో యాదవులు అందరు ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని విధాల ఆదుకుంటామని తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం తాండూరులో కురుమ, యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పెద్ద ఎత్తున యుదవ, కురుమ సంఘం సభ్యులు పాల్గొని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహార్‌రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మనోమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సారి ఆశీర్వదించి గెలిపిస్తే తాండూరు ప్రాంతాన్ని అందరు గర్వించేలా అబివృద్ధి చేసిచూపిస్తామని తెలిపారు. తాండూరులో తిష్టవేసిన ప్రమాదకర శక్తులను ఓటు అనే ఆయుదంతో బుద్ధి చెప్పి తరిమి కొట్టాలని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే ఓటు వేసిన ప్రతి ఒక్కరు గర్వపడేలా పనిచేస్తానని హామి ఇచ్చారు. తాండూరు ప్రాంతంలో సుమారు 10వేల మంది యువతీ, యువకులకు ఉపాధి కల్పించడం కోసం పారిశ్రామిక హాబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. నాగరిక సమాజానికి కావలసిన అన్ని వసతుల కల్పనే లక్ష్యంగా పాలన చేస్తానని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కురుమ సంఘం స్వచ్ఛందంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సక్సెస్ కావడంతో కాంగ్రెస్ నాయకుల్లో మరింత జోష్ నెలకొంది. మరోవైపు తాండూరు నియోజకవర్గ పరిధిలో యాలాల మండలం అగ్గనూర్, తాండూరు మండలం మైసమ్మ తండా, పెద్దెముల్ మండలం ఆత్కూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారా సింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమర్, మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, మండల అధ్యక్షులు జన్నె నాగప్ప, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, వివిద మండలాల సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపైనే తొలి సంతకం

**-వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్**



చిన్నారిని పలకిరిస్తున్న గడ్డం ప్రసాద్ కుమార్

**ధారూర్ నవంబరు23,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సంతకం 6 గ్యారంటీలపైనే అని వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగ్‌సాన్‌పల్లి,తరిగోపుల,మైలారం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మోసపూరితమైన మాటలు చెప్తూ పేదల జీవితాలను చీకట్లోకి నెట్టిన కెసిఆర్‌ను గద్దతించాలన్నారు.కెసిఆర్ చెబుతున్న మాయమాటలను నమ్మి ప్రజలు మళ్లీ మోసపోవద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మోజీర్టతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,సీనియర్ నాయకుడు రాంరెడ్డి,గ్రామాల కార్యకర్తలు,పాల్గొన్నారు.

# పేదలాందరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం : వజ్రేశ్ యాదవ్



పోచారంలో కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్‌కు నుదుట తిలకం దిద్దుతున్న మహిళలు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి, పోచారం, అన్నోజిగూడ, యంనంపేట్ తదితర గ్రామాల్లో గురువారం సాయంత్రం కార్నర్ సభలు జరిగాయి. కాంగ్రెస్ అభ్యర్థితో పాటు పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్‌లు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థికి మహిళలు స్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది హారతి పట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టిన మూడు నెలలలోపే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిందని, బీఆర్ఎస్ ఇస్తామన్నా 12 శాతం రిజర్వేషన్లు ఎమైందని ప్రశ్నించారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్‌కార్డులు ఇస్తామని, ఆటో కార్మికులకు ఎడాదికి 12 వేల నగదు ఇస్తామని నదవ తరగతి పాసైన ఆడకూతురికి విద్యుత్ స్కూటీ పంపిణీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించడానికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారంలో రాష్ట్ర పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మెట్టు నర్సింహ రెడ్డి, బి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు మద్దతు తెలపని పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదు

**-గోడపత్రిక ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ నేతలు**



గోడపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

**మొయినాబాద్, నవంబర్ 23 ప్రభాతవార్త:**
వర్గీకరణకు మద్దతు తెలుపని ఏ రాజకీయ పార్టీలకు మాదిగల ఓటు అడిగే నైతిక హక్కు లేదని, తమ మద్దతు బిజెపికేనని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, మాదిగ రాష్ట్ర నాయకులు వనం నరసింహ, శంకరరావు మాదిగ, చేవెళ్ల అసెంబ్లీ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ స్పష్టం చేశారు. మాదిగలంతా బిజెపికే మద్దతు ఇవ్వాలంటూ గురువారం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు మాదిగలకు కేటాయించిన పార్టీ బిజెపి అని అన్నారు. వర్గీకరణకు పూర్తి మద్దతు ఇచ్చిన బిజెపి పార్టీకే మాదిగలంతా మద్దతు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఇచ్చినపిలుపును తూచా తప్పకుండా మాదిగలు పాటించాలని కోరారు. అదేవిధంగా ఏడుగురితో కూడిన సిట్టింగ్ జడ్జిలతో కమిటీని నియమించి వర్గీకరణకు మద్దతు పలికిన బిజెపికి మాదిగలంతా మద్దతు ఇవ్వాలని మందకృష్ణ పిలుపునిచ్చారని వారు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ రత్నంకు తమ మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేతల శివకుమార్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మదిమూల లక్ష్మయ్య మాదిగ, రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు భానుప్రసాద్ మాదిగ, ఎమ్మెస్పీ అధ్యక్షుడు కొండిగారి మహేందర్ మాదిగ, మండల కన్వీనర్ ఊరేట ప్రవీణ్ కుమార్, చేవెళ్ల మండల ఎమ్మార్పీఎస్ కార్యదర్శి పాల మహేందర్ మాదిగ, చేవెళ్ల నియోజకవర్గం ఎంఎస్ఎఫ్ నాయకులు బిచ్చగొల్ల రమేష్, కొండరు పురుషోత్తం, బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి



పలు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

**శంకర్‌పల్లి, నవంబర్ 23 ప్రభాతవార్త:**
బువ్వ పెట్టే బిఆర్ఎస్‌కు ఓటేస్తారా..? కాటేసే కాంగ్రెస్‌కు ఓటేస్తారా..? ప్రజలు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని, అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, చైర్‌పర్సన్ సాత విజయ లక్ష్మి ప్రవీణ్‌కుమార్, సొసైటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మండల అధ్యక్షుడు గోపాల్, మున్సిపాలిటీ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, సర్పంచ్‌లు సత్యనారాయణ, అనిత సురేందర్‌గౌడ్, ఇందిరా లక్ష్మణ్, దశరథ్, పాడవు శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు మేఘన సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ అశోక్, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు పార్శి బాలకృష్ణ, నర్సింలు, ఉపేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## ఏయూలో 180 మంది విద్యార్థులు రక్తదానం

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఫార్మసీ విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సహకారంతో నిర్వహించిన శిభిరాన్ని ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశలు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. 62వ జాతీయ ఫార్మసీ వారోత్సవం-2023లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు, విద్యార్థులు 180 మంది రక్తదానం చేశారు. జూబ్లీహిల్స్ లయన్స్‌క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిభిరంలో ఆరాధ్య రక్తనిధి ప్రతినిధులు దాతల నుంచి 180 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా రక్తదాతలకు పండ్లు, ఓఆర్ఎస్ అందజేశారు. ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విభాగం సమన్వయకర్త డాక్టర్ జి.బాబా శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఏయూలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



ఘటన స్థలాని పరిశీలిస్తున్న ఎస్సై సంతోష్ కుమార్

**ధారూర్ నవంబరు23,ప్రభాతవార్త :**
అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల పరిధిలోని కెరెల్లీ గ్రామానికి చెందిన బుడ్డ ఆనందం (36) గ్రామ శివారులో గాలి పోచమ్మ దేవాలయ సమీపంలో రోడ్డు పక్కన అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుగా నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

## ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు



సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు

**కొడంగల్ నవంబర్ 23ప్రభాతవార్త**
సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకొని గురువారం కొడంగల్‌లో సత్యసాయి భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణానికి చెందిన సత్యసాయి భక్తుడు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ నివాసంలో కుటుంబ సభ్యులు,కాలనీవాసులు సత్యసాయి బాబా జయంతి వేడుకలను నిర్వహించారు.సత్యసాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను జరుపుకున్నారు.అనంతరం కాలనీవాసులు భజనలు,సత్యసాయి కీర్తనలను అలపించారు.ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్స్ మాజీ చెర్మేన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి,ఎంఐఎం తాలూకా అద్యక్షులు ఎస్కే.గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో అవార్డు అందుకున్న రమేష్




ఆవార్డును అందుకుంటున్న రమేష్

**కొడంగల్ నవంబర్ 23ప్రభాతవార్త**
కొడంగల్ మండల పరిధిలోని ఖాజా అహ్మద్‌పల్లి గ్రామానికి చెందిన టి.రమేష్ మార్షల్ ఆర్ట్స్‌లో సింగిడీ ఆవార్డును అందుకున్నారు.ఈనెల 21న హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో సింగిడి కల్చరల్ అర్గనైజేషన్ హైద్రాబాద్,తెలంగాణా సాంస్కృతి వారి సంయుక్త అద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేష్ సింగిడి ఆవార్డును అందుకున్నారు.కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హజరైన సుచిర్ ఇండియా సీఈఓ లయన్ డాక్టర్ కిరణ్ చేతుల మీదుగా ఆవార్డును అందుకున్నట్లు ఆవార్డు గ్రహిత రమేష్ తెలిపారు.

## బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడుదాం

**-పెద్దేముల్ సొసైటి డైరెక్టర్ నారాయన్‌రెడ్డి**



మంబాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్, నవంబరు 23, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని,అందుకు ఆ పార్టీకి చరమగీతం పాడుదామని పెద్దేముల్ సోసైటి డైరెక్టర్ ఎస్.నారాయన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ తరపున గురువారం పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ఇంటింటికి తిరుగుతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాధక్రిష్ణరెడ్డి మాట్లాడుతూ హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మెనిపెస్టోలో ఆరు గ్యారేంటీలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్,మాజీ యంపిటిసి రాజు, నాయకులు మౌలానా, కుర్వ వెంకటయ్య, యేసు, హెచ్, దస్థప్ప,సి,వెంకటయ్య, యాదప్ప, నరేందర్, రాములు, ద్యావరి శివారెడ్డి, తాడి బాలప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యం



**ఆదిభట్ల నవంబరు23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు ప్రచారం చేస్తున్నారు.ఆదిభట్ల మున్సిపాలిటీలో గల కొంగరకలాన్ గ్రామంలో ఇబ్రహీం పట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా నాయకులు,కార్యకర్తలు,యువకులు కలిసి బూత్ నెంబర్ 122,123లో గడపగడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ దండిగ చక్రి యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌పైన ప్రజలందరిలో గౌరవం పెరిగిందని విశేష స్పందన లభిస్తుందని తప్పకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల్లేష్,రమేష్,నరసింహ,లింగాల మహేందర్, చింతాకుల యాదయ్య,నీల యాదయ్య,నాగేష్ ,రాఘవేందర్,రాజశేఖర్, నవీన్, సురేష్,గోపగల నగేష్,రాము,నరసింహ,ఇతర కార్యకర్తలు,పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

**-షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి**

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :**
తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం కుమ్మరిగూడ గ్రామానికి చెందిన దామోదర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి చెందాలంటే చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, నాయకులు రమేష్‌యాదవ్, అవిలాష్‌గౌడ్, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.



పట్నం అవినాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

# ఉద్యోగులందరూ కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో పనిచేయాలి

**ఇద్దరు వీవోఏల తొలగింపు, వార్డెన్ సస్పెండ్**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, నవంబర్23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులందరూ కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా అన్నారు. చేగుంట మండలం చందాయిపేట గ్రామ వీవోఏగా పనిచేస్తున్న పద్మ, హవేళిఘనపూర్ మండలం నాగపూర్ వీవోఏగా పనిచే స్తున్న యాదగిరిలను విధుల నుండి తొలగించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా పద్మ, భర్త స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీ నందు చేరిన ఫోటోను సీవిజిల్ ఆప్‌లో ఏపీఎంకు ఫిర్యాదు అందింది. ఆ ఫిర్యాదును జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, ఏపీఎం, పంచాయితీ కార్యదర్శి, ఎఫ్ఎస్‌టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ అందరి సమక్షంలో విచారించారు. ఆధారాలు పరిశీలించగా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలిందని, అందుకే ఆమెను విధుల నుంచి తొలగించారు. హవేళి ఘనపూర్ మండలం నాగపూర్ గ్రామం ప్రతినిధులు జిల్లా జనరల్ పరిశీలకులు పృథ్వీ రాజ్ బీపీకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారికి విచారించాలని ఆదేశించారు. వారికి ఆదేశాల ప్రకారం తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్నికల్లో గ్రామ మహిళా సంఘాలను మభ్య పెడుతూ సౌభాగ్యలక్ష్మీ పథకం క్రింద 3 వేల రూపాయలు ప్రభుత్వం నుంచి వస్తాయని ప్రచారం చేశారని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారుల బృందం నివేదికను అను సరించి నాగాపూర్ వీవోఏ యాదగిరిని విధుల నుండి తొలగించారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్, ఎ. మనోహర్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో బీసీ బాలుర వసతి గృహం ఎ. మనోహర్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వార్డెన్ విధుల్లో నిర్లక్ష్యం వహించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఫిర్యాదు మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నివేదిక ఆధారంగా వార్డెన్ ఎ. మనోహర్‌ను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు,రాజకీయ ప్రచారాలలో పాల్గొనకూడదని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సీసీఏ రూల్, ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవలసి వస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.

# ఉద్యోగులూ.. తస్మాత్ జాగ్రత్త..!!



**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సమరానికి అన్ని పార్టీలు సై అంటే సై అనే విధంగా పోటీపడుతున్నారు. ఎన్నికల ప్రచారం కూడా రోజురోజుకు ఊపందుకుంటుంది. అదే స్థాయిలో ఎన్నికల సంఘం అన్నింటిపై నిఘా తీవ్రతరం చేస్తుంది. ఎన్నికల నియమావళి అమలులో నిక్కచ్చిగా వ్యవహరిస్తోంది. ఉద్యోగులు విధుల వరకే పరిమితం కాల్సి ఉంటుందని, అలా కాకుండా ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా ఉండకూడదని ఎన్నికల సంఘం అధికారులు స్పష్టంగా సూచిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయా విభాగాల ఉన్నతాధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తే...కింది స్థాయిలో పనిచేసే ఉద్యోగులు ఇలాంటి వాటిల్లో చిక్కకుండా జాగ్రత్తలు తీసుకునే వీలుంది.

### నిబంధనలు ఇలా....:

ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనకూడదు. తనకింది ఉద్యోగులను, ఇతరులను ఫలానా పార్టీకే ఓటు వేయాలని ఆదేశించకూడదు. ఓటర్లు ప్రలోభాలకు గురయ్యేలా ప్రకటనలు ఇవ్వకూడదు. రాజకీయ పార్టీల కండువాలు వేసుకొని ప్రచారం చేయరాదు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టేలా పోస్టులు చేయకూడదు.

### వీడియో చిత్రీకరణ..:

ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా వీడియో సర్వేలెన్స్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు ప్రచార సభలు, సమావేశాలపై నిఘా వేసి వీడియో చిత్రీకరిస్తున్నాయి. వీటిని ప్రత్యేక వ్యీయింగ్ బృందం వీక్షిస్తుంది. ఉద్యోగులు పాల్గొనట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫిర్యాదు చేస్తే స్థానిక అధికారులు ఎన్నికల అధికారులకు నివేదిస్తారు. నిర్ధారణ అయితే సస్పెండ్ అవుతారు.

### సామాజిక మాధ్యమాలపై దృష్టి..:

సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, మీడియాలో వచ్చే వార్తలను పరిశీలించేందుకు ప్రత్యేక మీడియా మానిటరింగ్ బృందాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగులు ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులు, ట్విట్టర్‌లో రాజకీయ పార్టీలకు అనుకూలంగా, ప్రతికూలంగా పోస్టులు చేస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోనుంది. కేవలం చూడలం వరకు పరిమితం కావొచ్చు. సామాజిక మాధ్యమ ఖాతాలపై కూడా ఈసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిబంధలనకు విరుద్ధంగా ప్రవర్తించిన ఉద్యోగులను మొద్ట విధుల నుంచి తప్పించిన తర్వాత విచారణ చేస్తారు. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు. ప్రతి ఉద్యోగికి వ్యక్తిగత అభిప్రాయం ఉండటంలో తప్పులేదు. ఇది విధి నిర్వహణపై ప్రభావం చూపడానికి వీల్లేదు. ఎన్నికల నియామవళి ప్రకారం పారదర్శకంగానే వ్యవహరించాలి అని ఎన్నికల అధికారులు సూచిస్తున్నారు. పూర్తి సాంకే తికతతో నిఘా వ్యవస్థ పనిచేస్తోందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన బిఎల్‌వోలు సైతం అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## సారూ.. జర భద్రం..!!

**ఉద్యోగుల కదలికలపై నిఘా...**

**పార్టీలకు కొమ్ముగాస్తే శిక్ష...**

**ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వేటు ఖాయం..**

**ప్రత్యేక నిఘా పెట్టిన ఎన్నికల సంఘం**

# చేవెళ్ళ బిఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలి

**-దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపు**

**చేవెళ్ళ, నవంబర్ 23, ప్రభాతవార్త**

చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యను గెలిపించాలని దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా పిలుపునిచ్చారు.గురవారం చేవెళ్ళ మండలం దామరిగిద్ద గ్రామానికి చేందిన సుమారు 50 యువకులు పెద్ద ఎత్తున చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి, మాజీ ఎంపిపి మంగళి బాల్‌రాజ్,మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్దం పుచ్చుకున్నారు.ఈ సందర్బంగా దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేవెళ్ల నియోజకవర్గంను ఎంతగానో అభివృద్ది చేసిన ఘనత కాలే యాదయ్యకు మాత్రమే దక్కిందన్నారు.రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ది కాలే యాదయ్యకు ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ది జరుగుతుందన్నారు.నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందిస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాటు పడుతున్న ప్రభుత్వంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు బేగరి అనిల్,ఏర్పుల అంజయ్య, దప్పు రాజు, బోద రవి, ఖానాపూరం మహేందర్, ఖానాపూరం శ్రీకాంత్, బోద నవీన్, బోద నర్సింలు, బోద ప్రకాష్, బోద ప్రసాద్, ఖానాపూరం అశోక్, బోద శేఖర్, ఖానాపూరన సత్తయ్య, బోద సునీల్, బేగరి దేవా, బేగరి రాజు, సోలోమన్, జెజె ప్రశాంత్, జెజె యాదగిరి,బేగరి మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

# వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ఇంటింటికి ప్రచారం



వర్షంలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీల్లో గురువారం ఆయన కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. వర్షంలో కూడా ఆయన కాలనీల్లో తిరుగుతూ మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మల్లారెడ్డి అసమర్థపాలన చేసి నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ నిధులు కేటాయించకుండా సొంత నిధులతో పనులు చేస్తున్నట్లు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని హస్తం గుర్తుకు ఓటు వేసి వజ్రేశ్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని యాదగిరియాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, బర్ల సహదేవ్, పేరా రమేశ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా విజయసంకల్ప యాత్ర

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం బిజెపి విజయసంకల్పయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఎన్‌ఎఫ్‌సీనగర్-చందుపట్లగూడ చౌరస్తాలో స్వామివివేకానంద విగ్రహానికి పూలదండలు వేసి యాత్రను ప్రారంభించారు. బిజెపి నాయకులు వివేకానంద విగ్రహం నుంచి ఎదులాబాద్‌రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, మాధవరెడ్డి వంతెన మీదుగా కొండాపూర్‌లోని కరసేవకుల స్థూపం వరకు జెండాలు ప్రదర్శిస్తూ ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. భారత్‌మాతాకి జై అంటూ కార్యకర్తలు విజయసంకల్పర్యాలీ జరిపారు. ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్, ప్రధానకార్యదర్శి రామతీర్థ, సీబీఎఫ్‌సీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, శక్తికేంద్రం ఇంచార్జ్ రవీందర్‌రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు విక్రాంత్‌రెడ్డి, బూతు అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, ఇందిరా శక్తి కేంద్రం సహఇంచార్జ్ వీరేశం, నాయకులు ఆకుల పద్మ, రవికాంత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విజయసంకల్ప ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



జహీరాబాద్ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 30వ తారీఖున జరుగనున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించకుని జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలను, పంపిణి కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశీలించారు. ఏర్పాట్లను పరిశీలించి తీసుకున్న జాగ్రత్తలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకారెడ్డిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా ముగిసేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. 100 శాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధాకారి వెంకారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు బిఆర్ఎస్ నేతలు



ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న బిఆర్ఎస్ నాయకులు

**ఝరాసంగం, నవంబరు 23, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బిఆర్ఎస్‌కు, అభ్యర్థి కొనింటి మాణిక్‌రావుకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఆశీర్వాద సభకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, మాజీ మండల అధ్యక్షులు సంతోష్‌పాటిల్, నాయకులు సంగమేశ్వర్, నాగేష్, కేదార్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను వెంటనే జారీ చేయాలి

**-టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్**



కలెక్టర్ కార్యాలయంలో అధికారి యం పరమేశ్వరంకు వినతి పత్రం అందచేస్తున్న టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 23, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి వెంటనే పోస్టల్ బ్యాలెట్ జారీ చేసి, ఓటు వినియోగించుకునే అవకాశం కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) సంగారెడ్డి జిల్లా కమిటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి యం పరమేశ్వర్‌కు గురువారం వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మయ్య యాద్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్‌లు మాట్లాడుతూ అక్టోబరు 31న జరిగిన మొదటి దఫా ఎన్నికల శిక్షణలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ధరఖాస్తులు చేసుకున్నప్పటికి అందరికి పోస్టల్ బ్యాలెట్‌లు అందలేదని, రెండవ దఫా శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికి పోస్టట్‌లు అందరికి అందలేదని గుర్తు చేశారు. సకాలంలో పోస్టల్‌లు అందకపోతే ఓటును సద్వినియోగం చేసుకునే అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ఓటు ఏ నియోజకవర్గంలో ఉన్నా ఎన్నికల శిక్షణలో పాల్గొంటున్న కేంద్రంలో ఓటు వేసే అవకాశం కల్పించాలన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**చేవెళ్ళ, నవంబర్ 23, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చేందిందని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం ముడిమ్యాల గ్రామంలో ఇంటింటికి తిరిగుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది పామెన బీంభరత్‌కు ఓటు వెయాలని ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలోనే ఋణ పాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మం జూరు చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంపించి ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందన్నారు. రైతు బందు పేరుతో రైతులను మోసం బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.చేవెళ్లలో ఎం అభి వృద్ధి జరుగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల ఎంపిటిసి సూర్యపేట స్వరూప లక్ష్మయ్యగౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ కోరే సువర్ణ సంఘమేశ్వర్, జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఉప సర్పంచ్ గోనే సుజాత మాధవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఊరడి సంజీవ పాల్గోన్నారు.



సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా సాయిబాబా ఆలయ 8వ వార్షికోత్సవం

**వెల్దుర్తి, నవంబర్23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలో వెలసిన సాయిబాబా ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి, దత్తాత్రేయ, ఆంజనేయ సహిత సాయినాథుడి 8వ వార్షికోత్సవాన్ని భక్తులు మాసాయిపేట సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 6.15 గంటల నుండి మంగళ వాయిద్య వేద స్వస్తి వచనములతో విఘ్నేశ్వర పూజ స్వస్తి పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్‌వరణం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, నవగ్రహ వాస్తు, దేవతా స్థాపన, గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. 10.30 గంటల నుండి స్వామి వారికి 108 కలషాలతో ఏకాదశ రుద్రాభిషేకం, మధ్యాహ్నం 12.00 గంటల నుండి మధ్యాహ్న హారతి, బాబా వారి తీర్థ ప్రసాదం, అన్న ప్రసాద వితరణ, మధ్యాహ్నం 1.00 గంటల నుండి మమా మంగళ కుంకుమార్చ, సాయంత్రం 6.00 గంటలకు సంధ్య హారతి, మంత్ర పుష్పం, వేద మండితులచే ఆశిర్వచనం, 7.00 గంటలకు స్వామి వారికి పల్లకి సేవను నిర్వహించారు. ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని సాయి సేవా సమితి ట్రస్టు నిర్వాహకులు, స్థానిక సర్పంచి మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు కలిసి అక్కడి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. వైదిక నిర్వహణ వనతుల ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ప్రాంగణమంతా సాయిబాబా నామ స్మరణతో మార్మ్రోగింది.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయి

**-రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు**



మాట్లాడుతున్న రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు

**వెల్దుర్తి, నవంబర్23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో బాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరిరావు ఇతర రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్న విషయాలను ఎండగట్టారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ రెండూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయకుండా ఇబ్బందులకు గురి చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, రైతు నాయకులు శంకర్‌గౌడ్, కృష్ణ, దుర్గాగౌడ్, శ్రీశైలం, మల్లేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి : మనోహార్‌రెడ్డి




కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపిన సంఘం ప్రతినిధులు

**తాండూరు, నవంబరు 23, ప్రభాతవార్త :**

అన్ని వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి మనోహా ర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులో జమాతే ఇస్లామి హింద్ కార్యాలయం లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు సయ్యద్ ముబ్బషీర్ ఆద్వర్యంలో సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి మనో హార్‌రెడ్డికి మద్దతు తెలిపారు. తాండూరులో విద్యారంగ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీ, వైద్య సమస్యలతో పాటు ముస్లింలకు రాజకీయ సాధికారత కల్పించాలనే డిమాండ్లతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహా ర్‌రెడ్డికి జమాతే ఇస్లామి హింద్ ఆద్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంస్థ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమర్, అబ్దుల్ రావూఫ్, మసూద్, అబ్దుల్ ఖవి, వనపర్తి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాజాపాష, ఎంపీ జే జిల్లా అధ్యక్షులు ఫహీం ఖాన్, అబ్దుల్ రహీం, మహమ్మద్ లయాఖ్ అలీ, అతీక్ అహమ్మద్, నజీర్ అహమ్మద్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజోత్సవం

**ఘట్‌కేసర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో గురువారవ శ్రీఅయ్యప్పస్వామి మహాపడి ఘనంగా నిర్వహించారు. రామాలయ ం సమీపంలో పూస నర్సింహ్మాస్వామి 18 వ పడిపూజను జరిపారు. గురుస్వామి బర్ల అంజనేయులు ఆధ్వర్యంలో స్వామి పడిపూజా మహోత్సవం వైభవంగా జరిపారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంపై అయ్యప్పస్వామి వివిధ రకాల పూలతో ముస్తాబు చేశారు. అయ్యప్ప మాలధారులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో వచ్చి స్వామిపూజలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణుఘోషతో పరిసర ప్రాంతమంతా మారుమోగిపోయింది. స్వామి పంచామృతంతో అభిషేకం చేసి, నైవేధ్యం, పలు రకాల ఫలాలు సమర్పించారు. అయ్యప్ప స్వాములు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి. పదునెట్టాంబడి 18 మెట్లపై శరణుఘోష మధ్య కర్పూరహారతులను వెలిగించారు. అనంతరం భక్తుల కు తీర్థ ప్రసాదాల వితరణ గావించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాస్, మాచర్ల పాండు, రాచకట్ల కృష్ణ, నర్సిం హ్మా, డబ్బా నర్సింగ్‌రావు, గాజుల సంతోష్, రాఘవేందర్, పూస నరేందర్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాల్ గ్రామంలో మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న సర్పంచ్ పడకండి కవిత శేఖర్ గౌడ్

## మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి

**-సర్పంచ్ కవితా శేఖర్ గౌడ్**

**యాచారం నవంబరు23,ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని మాల్ సర్పంచ్ పడకండి కవితా శేఖర్ గౌడ్ నినాదం చేశారు.మండల పరిధిలోని మాల్ గ్రామంలో సర్పంచ్ వార్డు సభ్యులు నాయకులు,కార్యకర్తలు ,మహిళలతో కలిసి భారీ ఎత్తున పాదయాత్రగా ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సామాన్య ప్రజలు మార్పు కోరుతున్నారని అధికార పార్టీలో చేరిన వారు అందరూ నిస్వార్థంతో నిరుపేదల సంక్షేమం కోసమే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.బీఆర్ఎస్‌పైన ప్రజలు విసిగిపోయారని తెలిపారు.ప్రజలు అంత కాంగ్రెస్ పార్టీవైపు అడుగులు వేస్తున్నారని ఎవ్వరు ఆపలే రని దీమా వ్యక్తం చేశారు.

## ముమ్మరంగా ఓటరు స్లిప్‌ల పంపిణీ



మేడిపల్లిలో వృద్ధులకు ఓటర్ల స్లిప్‌లను పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి

**యాచారం నవంబరు23,ప్రభాతవార్త :**

యాచారం మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు ,ఆశవర్కర్లు వారి పరిధిలో ఉన్న ఓటర్లకు స్లిప్‌లను అందజేస్తున్నారు.గురువారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ రాజలక్ష్మి గ్రామంలో ఉన్న ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు.ఓటర్ స్లిప్‌ల ద్వారా పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి చాలా సులభంగా ఉంటుం దని ప్రతి ఒక్కరూ వీటిని తీసుకోవాలని కోరారు.

## అన్నదాన ప్రభువే...శరణం అయ్యప్ప

**-మేకగూడ వాసి ఎడ్ల వెంకటేష్ అన్నదానం**



అయ్యప్ప దేవాలయంలో అన్నదానంలో పాల్గొన్న స్వాములు

**నందిగామ నవంబరు23,ప్రభాతవార్త :**

నందిగామ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మేకగూడ గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేష్ స్వాములకు అన్నదానం చేశారు.అంతకు ముందు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అన్నదాన ప్రభువు ఎడ్ల వెంకటేష్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి కరుణ,కృప,కటాక్షాలుండాలని ఆలయ నిర్వాహకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చించోటీ కృష్ణ గౌడ్,బి.జంగయ్య గౌడ్,గురుస్వామి కావలి ప్రభాకర్,సుబ్బు, ఎడ్ల గోపాల్,శేఖర్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

### పేదింటి పెళ్లిళ్లకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం

**కడ్తాల్,నవంబరు 23 ప్రభాతవార్త :**

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు తన కుటుంబ సభ్యునిలా తన ఉదార స్వభావం చాటుకుంటోంది. తనకు తెలిసినంత ఆర్థిక సహాయం అందిస్తోంది. కడ్తాల్ మండలంలోని కొండ్రిగాని బోడుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పిలిగుండు తండాకు చెందిన ఇద్దరి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించింది. సభావత్ సేవ్య బీజ దంపతుల కూతురు రాజేశ్వరి వివాహానికి 10116 ఆర్థిక సాయం అందించగా ఇతే తండాకు చెందిన రామావత్ కిషన్, బామ్లి దంపతుల కూతురు శిరీష వివాహానికి రూ.10116 ఆర్థిక సహాయాన్ని జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా అందించారు. రెండు కుటుంబాలకు కలిసి మొత్తం రూ. 20,232 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

### కెసిఆర్ గారడి మాటలు నమ్మొద్దు : ఎంపిటిసి ఆశోక్

**షాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

కేసీఆర్ గారడి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని షాబాద్ ఎంపీటీసీ ఆశోక్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాలతో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మంగలి శివకుమార్, వార్డు సభ్యులు గౌరీశ్వర్, రాజు, గౌతమ్, మల్లేష్, నాయకులు దండు రాహుల్, తమ్ములి రవీం దర్, మల్లేష్, సత్తయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.



అనిల్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న గ్రూప్ సభ్యులు

## యువకుడికి ఆర్థిక సహాయం అందజేత

**చేర్యాల,నవంబర్ 23, ప్రభాతవార్త**

చేర్యాల పట్టణంలోని మొండిచింత కాలనీకి చెందిన తుమ్మలపల్లి అనిల్ గత ఐదు సంవత్సరాలక్రితం రోడ్డు ప్రమాదంలో ఎన్నుముక పూర్తిగా దెబ్బ తినడంతో లేవలేని స్థితిలో ఉన్నాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం కోసం అప్పటి నుండి ఎదురుచూస్తున్నాడు. చేర్యాల పట్టణానికి చెందిన ఆర్థిక చేయూత గ్రూప్ సభ్యులు విషయం తెలుసుకుని గురువారం అనిల్‌ను పరమర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక చేయూత గ్రూప్ తరుపున రూ.5వేల ఐదు వందలు ఆర్థిక సహాయం అందించారు. అందించిన వారిలో ఆ గ్రూప్ అధ్యక్షులు వట్టిపల్లి రమేష్ సభ్యులు ఇప్పకా యల పవన్, ఐతే శంకర్, భూమిగారి రాజేష్ తదితరులు ఉన్నారు. అనిల్ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిసిఎం బోల్తా..డ్రైవర్, క్లీనర్లకు గాయాలు



అదుపుతప్పి బోల్తా పడిన డీసిఎం వాహనం

**చౌటకూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** డీసిఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్, క్లీనర్ గాయాలకు గురైన సంఘటన మండల కేంద్రమైన చౌటకూరు శివారులోని 161జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం...హైద్రాబాద్ నుంచి అకోలా నాందేడ్‌కు పత్తి మందుల లోడ్‌తో వెళుతున్న డిసిఎం వాహనం చౌటకూరు సమీపంలోకి రాగానే జాతీయ రహదారిపై ఉన్న వెంతెనపై నుంచి కిందికి దూసుకుపోఇ బోల్తా పడిందన్నారు.డిసిఎం డ్రైవర్, క్లీనర్‌లు స్వల్ప గాయాలతో బడపడినట్లు వివరించారు.

## ఎన్ఎస్‌యుఐ మండల కమిటి నియామకం



మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మనోజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

**చౌటకూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** మండల ఎన్‌యస్ఐ కమిటిని నియమించారు. మండల కమిటి అధ్యక్షులుగా మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన మనోజ్‌కుమార్‌ను మండల అధ్యక్షులుగా, ఉపా ధ్యక్షులుగా గొల్ల అభిలష్‌లను నియమిస్తూ పార్టీ నియామక ఉత్తర్వులు అందచేయడంతో కాంగ్రెస్ నేత త్రిష నియామక ఉత్తర్వులు అందించి అభినందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్, మండల సలహాదారు శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షులు వర్గాల రమేష్, ప్రధాన కార్యదర్శి ఆగమయ్య,సరేపల్లి గ్రామ కమిటి అధ్యక్షులు శివరాజ్ గౌడ్, గ్రామ కమిటి యూత్ అధ్యక్షులు కార్తీగౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు రఘు, మండల పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కైసర్, మండల నాయకులు కృష్ణ, బైరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



శివంపేట పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ అంజయ్య

**చౌటకూరు, నవంబరు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు మండంలోని శివంపేట, సుల్తాన్‌పూర్, కోర్పోల్ గ్రామాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి డి అంజయ్య తనిఖీ చేశారు.10వ తరగతి విద్యార్థ హాజరు, ప్రత్యేక తరగతులు నిర్వాహణ తీరు, ఉపాధ్యాయులు హాజరు, మధ్యాహ్నం భోజనం, ప్రాథమిక పాఠశాల తొలిమెట్టు కార్యక్రమాలపై ఉపాధ్యాయులతో ఆరా తీశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సబ్బంద వర్గాల అభివృద్ధి

**ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి చంద్రశేఖర్**



గొల్లకుముమల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సబ్బండ వర్గాల అభివృద్ధి, అభ్యున్నతి సాధ్యం అవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం గొల్ల కురుమ యాదవుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను ఒగ్గు డోలు చప్పుళ్లతో యాదవ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్లు ఇస్తామని డబ్బులు కట్టించుకుని గొర్లు ఇవ్వకుండా మోసం చేశారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు రుణాలు అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెల 2500రూపాయలు చెల్లిస్తామన్నారు. ఆడబిడ్డ పెళ్లికి కానుకగా లక్ష రూపాయలు, తులం బంగారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే శివన్న, హుగ్గెల్లి రాములు, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

**పటాన్‌చెరు,నవంబర్ 23,ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న పాల్పడిన సంఘటన మండల పరిధి మదూర్‌లో గురువారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కాడిగల్ల బాబు(36) గత కొంత కాలంగా బాబు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. గత వారం 17వ తేదిన గవ్వలపల్లిలో పని ఉందనిఇంటి నుండి వెళ్లాడు. మార్గ మధ్యలో పురుగులో మందు తాగి ఇంటికి చేరుకున్నాడు. వాంతులు కావడంతో తండ్రి రాములు కాడిగల్ల బాబును నిలదీయగా పురుగుల మందు తాగినట్లు తెలుపగా, నార్సింగిలోని ప్రవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గిరిజనులు

**నాగల్‌గిద్ద, నవంబరు 23, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లో నిర్వహించిన సభలో టిపిసిసి అధ్యక్షులు రేవం త్‌రెడ్డి గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్‌ను అవమానిం చారంటూ మండలంలోని ఆయా తండాలలో సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ బాధ్యత గల వ్యక్తి గిరిజనుల ఆరాధ్య దైవంగా పూజించే సేవాలాల్ మహారాజ్‌ను అవమానించగం సరికాదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డిదిష్టి బొమ్మను ఈ సందర్బంగ తండాలలో దహనం చేశారు. రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చేయాలని డిమాం డ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి గిరిజనులు తగు రీతిలో బుద్ది చెప్పాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.



సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు



అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గిరిజన నాయకులు

### అల్లాదుర్గంలో..

**అల్లాదుర్గం, నవంబరు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో టి పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను గిరిజన సంఘాల నాయకులు గురువారం దగ్ధం చేశారు. నారాయణఖేడ్ ఎన్నికల బహిరంగ సభలో సేవాలాల్ మహారాజ్ ఫోటోను అవమానపర్చారని గిరిజనులు ఆందోళనకు దిగారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు జైపాల్ నాయక్, మోహన్ రాథోడ్, శివరామ్ రాథోడ్, గిరిజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిరా ్యదు చేస్తున్న దృశ్యం

## రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

సిద్దిపేట పట్టణ శివారులోని పొన్నాల రాజీవ్‌రహదారిపై గల రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప మహేందర్‌రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతు గురువారం త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న భయంతోనే కొందరు దుండగులు అయన విగ్రహాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే చూస్తూ ఉరుకోమన్నారు. దుండగులను గుర్తిం చడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ నియామకం



నియామకం పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబర్ 23, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అధ్వర్యంలో గురువారం నియమించారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంకాళి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఇర్మల్ల ముత్యం, కార్యదర్శులుగా మంకాళి మల్లేశం, బోయ ఎల్లయ్య, బోయ మల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షులుగా లింగంపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా కామ మహేష్‌బాబు, కార్యదర్శిగా నాగరాజులను నియమించి నియామకం పత్రాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత జయంత్, పిల్లి బాబు,శానాగొండ రాజు, కోడేల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల రాజకీయ అణిచివేతకు బిఆర్ఎస్ కుట్ర

**-మండల బిజెపి ముదిరాజ్ నాయకులు**



విలేకరులతో మాట్లాడుతున్న ముదిరాజ్ నాయకులు

**ములుగు, నవంబర్ 23 (ప్రభాతవార్త):**

బిఆర్ఎస్ పార్టీలో కొంత మంది స్వలాభాన్ని ఆశిస్తూ కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని బిజెపి మండల పార్టీ ముదిరాజ్ నాయకులు, ముదిరాజ్ సంఘం ప్రచార కార్యదర్శి మన్నె శ్రీనివాస్, ములుగు గ్రామ కోశాధికారి లకడమైన ముత్యాలు, కార్యవర్గ సభ్యులు సాయికిరణ్, మల్లేష్, గ్రామ ప్రచార కార్యదర్శి అన్నెబోయిన యాదగిరి, కొండు నర్సింలులు మండిపడ్డారు. గురువారం లక్ష్మక్కపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ బిసిలను రాజకీయంగా ఎదగనివ్వద్దని బిఆర్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడి మత్స్య అభివృద్ధి శాఖ నుండి వచ్చే నిధులను కెసిఆర్ ఇస్తున్నారనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. రాజ్యాధికారం అడిగినందుకే ఈటల రాజేందర్, నీలం మధులను పార్టీలో ఉం డకుండా అణిచివేయడానికి కుట్రపన్నారని పేర్కొన్నారు. గజ్వేల్ బరిలో నిలిచిన ఈటలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు శ్రీకాంత్, నగేష్, కరుణాకర్, నర్సింలు, సుంకరి రమేష్, శ్రీనివాస్, వినోద్, లింగ భానుప్రసాద్, లక్ష్మీనర్సింహ్మా, పరుపుల చంద్రయ్య, గణేష్, మల్లేష్, పరమేష్, యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా యాదగిరి

**కొమురవెల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :**

వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు కుంచెం శేఖర్ అధ్వర్యంలో గురువా రం మండల కేంద్రంలోని వడ్డెర సంఘం కమిటీ హాల్‌లో జిల్లా ఉపాధ్యక్షున్ని, మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా దేశెట్టి బిక్షపతి, మండల అధ్యక్షులుగా వలపు యాదగిరి, ఉపాధ్యక్షులుగా వలపు దేశెట్టి చిత్తరి, వర్కింగ్ ప్రెసిడెం ట్‌గా దేశెట్టి క్రిష్ణ, కార్యదర్శిగా శ్రీకాంత్, యూత్ అధ్యక్షులుగా నరేష్, మండల మహిళ అధ్యక్షురాలుగా దేశెట్టి తిరుపతమ్మ, ఉపాధ్యక్షురా లుగా దేశెట్టి రోజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు వడ్డెర కులస్తుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అర్థికంగా, విద్య పరంగా, రాజకీయంగా ఎంతో వెనకబడి ఉన్న వడ్డెర కులస్తులను ప్రభుత్వం అదుకోవాల్సి న అసరం ఎంతైనా ఉందన్నారు. స్వామి అలయంలో వడ్డెర సత్ర ం ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. బండ(రాయి) కొట్టేందుకు వడ్డెరులకు అధునాతన పరికరాలు అందించాలన్నారు. వడ్డెర కులస్తు ల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షునిగా నియమించినందులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు బోదాసు యాదగిరి, కుంచెం రవి, దేశెట్టి వెంకటయ్య, దేశెట్టి మల్ల య్య, దేశెట్టి యాదయ్య, దేశెట్టి సత్తయ్య, దేశెట్టి కవిత, మంజుల, వివిధ గ్రామాల వడ్డెర సంగం నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.



కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలి

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్23 ప్రభాతవార్త:**

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషాకు ఎస్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు.దా నికి జిల్లా కలెక్టర్ పీవో, ఏపీవోలకు గజ్వేల్, దుబ్బాక వారికి సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో, అందోల్ వారికి సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో, నర్సాపూర్, మెదక్ వారికి మెదక్ కలెక్టర్ కార్యాలయంలో అందిస్తారని, వోపీవోలకు శిక్షణ కార్యక్రమంలోనే అందజేస్తారని, తేది తరువాత తెలియజేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనేవారికి ఓడీ సౌకర్యం కలదని తెలిపారు. ఎస్టీయూ టీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజగోపాల్‌గౌడ్, నర్సింగ్, శ్రీకాంత్‌గౌడ్, కిష్టయ్య, అశోక్, బాలకృష్ణ, శ్రీనివాస్, అరుణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాను అరికట్టాలి

**ఎన్నికల వ్యయపరిశీలకులు వెంకటేష్‌బాబు**



బార్ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

**హుస్నాబాద్,నవంబరు23,ప్రభాతవార్త :** అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వెంకటేష్‌బాబు అన్నారు.గురువారం రోజున హుస్నాబాద్‌లోని రేణుకబార్,ఎంటిఆర్ వైన్స్,పైడిద్దరాజు వైన్ షాపులను పరిశీలించారు. ఈ సందర్బంగా వాటి పని తీరు,మద్యం విక్రయాలు,రిజిస్టర్లతో పాటు సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడుతూ ఎన్నికల దృశ్య మద్యం అక్రమంగా తరలించకుండా అరికట్టాలని,నిబందనలు ఉల్లగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్,ఎస్ఐ దామోదర్,సిబ్బంది ఖాలిక్,రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి సిఎల తొలగింపు



ధాన్యం కొనుగోలు కేంద్రంలో విచారణ చేపట్టిన అధికారుల దృశ్యం

**వార్త కథనానికి స్పందన**

**హుస్నాబాద్‌రూరల్,నవంబరు23,ప్రభాతవార్త :**

ధాన్యం కొనుగోళ్లలో సిఎల ఇష్టారాజ్యం శీర్షికతో శుక్రవారం రోజున ప్రభాతవార్తలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. ఈవార్తకు స్పందించిన ఎపిఎం శ్రీనివాస్, సిసిలు తిరుపతి,బిక్షపతిలు ఆరోపలు ఎదుర్కొంటున్న అక్కన్నపేట మండలంలోని అంతకపేట,చౌటపల్లి సిఎలపై విచారణ చేపట్టి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు వారి బంధు వులు, ఆత్మీయుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెల్లకపోయినా వారి కళ్లాల వద్ద కాంట పెట్టించిన విషయం వాస్తవమేనని విచారణలో తేలగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటి నుండి వారి ద్దరిని తొలగించడంతో పాటు ఇద్దరికి మెమోలు జారీ చేసినట్లు ఎపిఎం శ్రీనివాస్ తెలిపారు. వారి స్థానాలలో మరో ఇద్దరిని నియమించి కొనుగోళ్ల నిబందనల ప్రకారం వేగవంతంగా జరిగేందుకు కృషి చేస్తామ న్నారు. సంఘాలకు లోబడి పని చేయని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మార్పంటూ వస్తున్న కాంగ్రెసోళ్లను నమ్మి మోసపోవద్దు

**నేషనల్ లేబర్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి**

**హుస్నాబాద్‌రూరల్,నవంబరు23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మార్పును తీసుకొస్తామని,ప్రజలు తమకే అధికారం కట్టబెట్టబోతున్నారని డబ్బా కొట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఇంతకు ముందు కర్ణాటక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో రాష్ట్ర ప్రజలు ఆ పార్టీ నాయకులను నిలదీయాలని నేషనల్ లేబర్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. గురువారం రోజున హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మెన్ లింగాల సాయన్న,చౌటపల్లి సర్పంచ్ గద్దల రమేష్‌లతో కలసి మాట్లాడుతూ మార్పు తీసుకొస్తామని ప్రజలను కాంగ్రెస్ నాయకులు మభ్య పెట్టి మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి ప్రచారానికి వస్తే ఇక్కడ హామీలు సరే కానీ కర్ణాటకలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కావడం లేదో సమాదానం చెప్పమని నిలదీయాలన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని గొప్పలు చెప్పుకోవడం మానాలని బిఆర్ఎస్ పార్టీ పోరాడి సాధించుకున్న తీరును వివరించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్దిని సంక్షేమ పథకాలను వివరించారు.అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలంటే హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్‌కుమార్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వాహబ్ అన్వర్,గుడాటిపల్లి ఎంపిటిసి రవిందర్,యువ నాయకులు గందె చిరంజీవి,మహ్మద్ ఇంతియాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ముస్లీం, మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసిసి మైనార్టీ సెల్ చీఫ్ అబ్జర్వర్ హమ్మర్ ఇస్లాం, రాజిరెడ్డి తదితరులు

## ఇందిరమ్మ రాజ్యంతోనే మైనార్టీలకు న్యాయం

**ఏఐసిసి మైనార్టీ సెల్ చీఫ్ అబ్జర్వర్ హమ్మర్ ఇస్లాం**

**నర్సాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పాలన ఇందిరమ్మ రాజ్యంతోనే మైనార్టీలకు తగిన న్యాయం జరుగుతుందని ఏఐసిసి మైనార్టీ సెల్ ఛీఫ్ అబ్జర్వర్ హమ్మర్ ఇస్లాం అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో మైనార్టీల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిసి మైనార్టీ సెల్ ఛీఫ్ అబ్జర్వర్ హమ్మర్ ఇస్లాం మాటాడుతూ బిజెపి,బిఆర్ఎస్,ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే ముస్లీం రిజర్వేషన్‌లు ఎత్తివేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పలు ప్రసంగాల్లో మాట్లాడినప్పటికి బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల నేతలు ఎందుకు మాట్లాడలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ నాయకులు మైనార్టీలను ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నారని ఆయన మండి పడ్డారు.ఇందిరమ్మ రాజ్యంతోనే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా మైనార్టీలకు అండగా ఉంటుందని, ఈమేరకు ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ముస్లీం, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సమావేశానికి హాజరైన ముస్లీ, మైనార్టీ సోదరులందరు కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మైనార్టీ సెల్ సెక్రటరి ఎంఏ హకీమ్, నాయకులు రిజ్వాన్,అల్తాఫ్, అక్రమ్, అబ్దుల్, అల్తాప్, రశీద్,ఇస్మాయిల్, ఫయాజ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, మల్లేషం పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి**

**కౌడిపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాపి చేయడం జరుగుతుందనికాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. గురువారం టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులరాలు చిలుముల సుహాసినిరెడ్డి లతో కలిసి ఆవుల రాజిరెడ్డి స్థానిక విలేకరలుతో మాట్లాడారు.నియోజకవర్గ ప్రజ లు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనలో విసుగుచెంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.రైతులకు గిట్టుబాటు దరతో పాటు 500 రూపాయిలు బోనస్ ఆవ్వడం జరుగుతుం దన్నారు. టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ మాట్లాడు తూ బిఆర్ఎస్ నాయకులు పెత్తనం చెలాయిస్తు భూకబ్జాలకు పాల్ప డుతున్నారన్నారు. గ్రామా గ్రామాన ప్రజలు ఆవుల రాజిరెడ్డి కి నీరాజనాలు పలుకుతు న్నారని అన్నారు. గిరిజన మహిళలు నాట్యం చేస్తు టపాకాయలు కాలుస్తు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో చంద్రం కృష్ణాగౌడ్, కమలాపూల్‌సింగ్,డిసిసి సెక్రటరి సయ్యద్ పాషా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, అంతారం గ్రామ సర్పంచ్ అశోక్‌గౌడ్, అధ్యక్షులు రఘు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్‌సింగ్, నాయకులు చార్ల శ్రీనివాస్‌గౌడ్, పోచయ్య, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,ప్రవీణ్‌రెడ్డి, వీరాగౌడ్, కిరణగౌడ్, భాస్కర్, మహ్మద్ నగర్ ఉప సర్పంచ్ ఫారూక్‌అలీ,బాలగౌడ్,అల్మాయిపేట మల్లేషం పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, నవంబర్ 23 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు గురువారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరిగిందని, కార్మికులకు బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి భవన నిర్మాణ కార్మికులకు మరింత ఉపాధి పెంచిన ఘనత కెసిఆర్‌దే అన్నారు. రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎన్నో ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. కులవృత్తులను, సబ్బండ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసినట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత భవన నిర్మాణాలు అధికంగా జరిగాయని, భవన నిర్మాణ కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, భవన నిర్మాణ కార్మికులు బయ్యారం నర్సింలు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం హోమాలు.. అన్నదానం

**రామాయంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ లోక కళ్యాణం కోసం ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తన సొంత ఖర్చులతో ప్రతిరోజు హోమాలు, రుద్రాభిషేకాలతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ పట్టణానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడు నాగభూషణాచారి ఆధ్వర్యంలో పూజారి చౌడి రవితేజ్ బృందం సభ్యుల ఈ పూజ కార్యక్రమాలు, హోమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సుమారు పది రోజులాగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొలిపర్తి గ్రామ శివారు వద్ద గోవు పూజ, రుద్రాభిషేకం, రాజశ్యామల హోమం, వారాహి హోమం, అష్టలక్ష్మి హోమం, వేంకటేశ్వర కళ్యాణం నిర్వహించారు. అంతే కాకుండా గురువారం నాడు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ రకాల కార్యక్రమాలు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. గోవుపూజ, రుద్రాభిషేకం, కుబూర ధన్వంతరి హోమం, ఆంజనేయ మూల మంత్ర హోమం, సరస్వతి సూక్త హోమం, లక్ష్మీనృసింహ కళ్యాణం ఘనంగా జరిగింది.



లోక కళ్యాణార్థం హోమం నిర్వహిస్తున్న దృశ్యం